# ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ పురోగతి మరియు వేతన చెల్లింపు యొక్క మిశ్రమ మార్గం 31 డిసెంబర్ 2023 వరకు పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగష్టు 31:ఉపాధి హామీ పథకం లబ్ధిదారుడు అనేక సందర్భాల్లో బ్యాంకు ఖాతా నంబర్‌లో తరచూ మార్పులు చేయడం మరియు సంబంధిత ప్రోగ్రామ్ ఆఫీసర్ కొత్త ఖాతా నంబర్‌ను అప్‌డేట్ చేయకపోవడం వల్ల, లబ్ధిదారుడు సకాలంలో కొత్త ఖాతానంబర్ ను సమర్పించనందున అనేక వేతన చెల్లింపు లావాదేవీలు గమ్యస్థాన బ్యాంకు శాఖ ద్వారా తిరస్కరించబడుతున్నాయని (పాత ఖాతా సంఖ్య కారణంగా)కేంద్ర ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

వివిధ వాటాదారులతో సంప్రదించి, అటువంటి తిరస్కరణలను నివారించడానికి, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డి బి టీ) ద్వారా వేతన చెల్లింపు చేయడానికి ఆధార్ చెల్లింపుల వంతెన వ్యవస్థ ఉత్తమ మార్గం అని నిర్ధారణ అయ్యింది. ఇది లబ్ధిదారులకు సకాలంలో వేతనాలు అందజేయడంలో దోహదపడుతుంది.

పథకం డేటాబేస్‌లో ఆధార్‌ను అప్‌డేట్ చేసిన తర్వాత, ప్రాంతం లో మార్పు లేదా బ్యాంక్ ఖాతా నంబర్‌లో మార్పు కారణంగా లబ్ధిదారు ఖాతా నంబర్‌లను అప్‌డేట్ చేయాల్సిన అవసరం లేదు. ఆధార్ నంబర్‌తో లింక్ చేయబడిన ఖాతా నంబర్‌కు డబ్బు నేరుగా బదిలీ చేయబడుతుంది. ఎం జీ ఎన్ ఆర్ జీ ఏ ఉపాధి పథకంలో ఒకటి కంటే ఎక్కువ ఖాతాలున్న చాలా అరుదైన లబ్ధిదారుల విషయంలో లబ్ధిదారుడు తన బదిలీ ఖాతాను ఎంచుకోవడానికి ఎంపిక అవకాశం ఉంటుంది.

డి బి టీ కోసం ఆధార్‌ను అనుసంధానం చేసిన చోట 99.55% లేదా అంతకంటే ఎక్కువ విజయవంతమైన శాతం ఉందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా చూపిస్తుంది. ఖాతా ఆధారిత చెల్లింపు విషయంలో అటువంటి విజయం దాదాపు 98%.

ఏ పీ బీ ఎన్ నిజమైన లబ్ధిదారులకు వారి బకాయిలు పొందడానికి సహాయం చేస్తోంది అలాగే నకిలీ లబ్ధిదారులను ఏరివేయడం ద్వారా అవినీతిని అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మహాత్మా గాంధీ ఎన్ ఆర్ జీ ఎన్ ఆధార్-ఆధారిత చెల్లింపును స్వీకరించలేదు. ఈ పథకం ఆధార్ ఆధారిత చెల్లింపు వంతెన వ్యవస్థను ఎంచుకుంది. ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ (ఏ బీ పీ ఎస్) పురోగతి సమీక్షించబడింది మరియు వేతన చెల్లింపు యొక్క మిశ్రమ మార్గం (ఎన్ ఎ సి హెచ్ మరియు ఏ బీ పీ ఎస్ మార్గం) 31 డిసెంబర్ 2023 వరకు లేదా తదుపరి ఉత్తర్వు వరకు పొడిగించబడింది. ఉపాధి కోసం వచ్చే లబ్ధిదారుని ఆధార్ నంబర్‌ను అందించమని అభ్యర్థించాలని, అయితే దీని ఆధారంగా ఉపాధిని తిరస్కరించవద్దని మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. ఒక లబ్ధిదారుడు పని కోసం డిమాండ్ చేయకపోతే, అటువంటి సందర్భంలో ఏ పీ బీ ఎస్ అర్హత గురించి ఆమె/అతని స్థితి ఉపాధి డిమాండ్‌పై ప్రభావం చూపదు. కార్మికుడు ఏ పీ బీ ఎస్కి అర్హత పొందలేదనే కారణంతో జాబ్ కార్డ్‌లను తొలగించలేము.

మహాత్మా గాంధీ ఎన్ ఆర్ జీ ఎస్ పథకం కింద ఏ పీ బీ ఎస్ 2017 నుండి వాడుకలో ఉంది. ప్రతి వయోజన జనాభాకు దాదాపుగా సార్వత్రిక ఆధార్ సంఖ్య అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇప్పుడు భారత ప్రభుత్వం ఎన్ ఆర్ జీ ఎస్ పథకం కింద లబ్ధిదారులకు ఏ పీ బీ ఎస్ని పొడిగించాలని నిర్ణయించింది. ఏ పీ బీ ఎస్ తో అనుబంధించబడిన ఖాతాకు మాత్రమే ఏ పీ బీ ఎస్ ద్వారా చెల్లింపు జరుగుతుంది, అంటే ఇది చెల్లింపు బదిలీకి సురక్షితమైన మరియు వేగవంతమైన మార్గం.

మొత్తం 14.33 కోట్ల మంది క్రియాశీల లబ్ధిదారులలో 13.97 కోట్ల మందికి ఆధార్ సీడింగ్ చేయబడింది. ఈ ఆధార్ సీడెడ్ లో మొత్తం 13.34 కోట్ల ఆధార్‌లు ప్రామాణీకరించబడ్డాయి మరియు 81.89% క్రియాశీల కార్మికులు ఇప్పుడు ఏ పీ బీ ఎస్ కి అర్హులు. జూలై 2023 నెలలో, దాదాపు 88.51% వేతన చెల్లింపు ఏ పీ బీ ఎస్ ద్వారా చేయబడింది.

మహాత్మా గాంధీ ఎన్ ఆర్ జీ ఎ అనేది డిమాండ్ ఆధారిత ఉపాధి పథకం అది వివిధ ఆర్థిక కారకాలచే ప్రభావితమవుతుంది. ఏ పీ బీ ఎస్ కోసం సరైన పర్యావరణ వ్యవస్థ ఉంది. లబ్ధిదారులకు ఏ పీ బీ ఎస్ యొక్క ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటే,ఇది చెల్లింపు కోసం అనుసరించాల్సిన ఉత్తమ వ్యవస్థ.

ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ అనేది లబ్ధిదారుల ఖాతాలో నేరుగా చెల్లింపు జమ అయ్యే మార్గం. ఈ వ్యవస్థలో బాగా స్పష్టమైన విధానదశలు ఉన్నాయి అలాగే లబ్ధిదారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది మరియు ఇతర లబ్ధిదారుల పాత్ర స్పష్టంగా నిర్వచించబడింది.

# వంటగ్యాసు సిలెండర్ ధరను తగ్గించడంపై ఎంపీ కపిల్ సిబల్ నిశిత విమర్శ

న్యూఢిల్లీ ఆగష్టు 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: గృహావనరాలకు వినియోగించే వంటగ్యాసు సిలెండర్ ధరను కేంద్రం తగ్గించడంపై రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ నిశిత విమర్శ చేశారు. ఇది "ఉచితాల సంస్కృతి" కాదా? అని నిలదీశారు. ఎల్‌పీజీ సిలెండర్ ధరను రూ.200 తగ్గిస్తూ కేంద్ర క్యాబినెట్ మంగళవారం నిర్ణయం తీసుకోగా, బుధవారం నుంచి ఆ నిర్ణయం అమల్లోకి వచ్చింది. రాఖీ పండుగ కానుకగా మోదీ ప్రభుత్వం ఈ చర్యను అభివర్ణించుకుంది. దీనిపై కపిల్ సిబల్ విమర్శలు గుప్పించారు. "మోదీజీ...ఉజ్వల్‌కు రూ.400 ఉపశమనం కల్పించడం ఉచితాల సంస్కృతి కాదా పేదింటి ప్రజలకు ఇది ఉద్దేశించినట్టు అనుకుంటున్నాను. ఇప్పటికైనా మీకు వాళ్ళు గుర్తొచ్చినందుకు అభినందిస్తున్నాను. 2024 దగ్గరకు వచ్చేసరికి వాళ్లు మీకు మరింత బాగా గుర్తొస్తారని కచ్చితంగా చెప్పగలను.

కానీ, విపక్ష పార్టీలు పేదలకు ఉపశమనం కలిపిస్తే మాత్రం దానిని ఉచితాల సంస్కృతంటూ ఎద్దేవా చేస్తుంటారు. జై హో..!" అంటూ కపిల్ సిబల్ ట్వీట్ చేసారు. యూపీఏ 1,2 ప్రభుత్వాల హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన కపిల్ సిబల్ గత ఏడాది మేలో కాంగ్రెస్ పార్టీకి ఉద్వాసన చెప్పారు. స్వతంత్ర అభ్యర్థిగా సమాజ్‌వాదీ పార్టీ మద్దతుతో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అన్యాయాలపై పోరాటానికి 'ఇన్సాఫ్' అనే రాజకీయేతర ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు.

# సుడా చైర్మెన్ బచ్చు విజయ్ కుమార్‌కు రక్షాబంధన్

## – సుడా చైర్మెన్ బచ్చు విజయ్ కుమార్‌కు రాఖీ కట్టిన సోదరి సునిత

## – అన్నయ్య ఆశీర్వాదాలు పొందిన సోదరి



న్యూఢిల్లీ, ఆగష్టు 31:తోడబుట్టిన అన్నా చెల్లెల్ల అనురాగ బంధానికి ప్రతీక రాఖీ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీబంధన్ రాఖీపౌర్ణమి పండుగ సందర్భంగా ఖమ్మం సుడా చైర్మెన్ బచ్చు విజయ్ కుమార్ కు తన సోదరి సునిత ఖమ్మంలోని చైర్మెన్ నివాసంలో రాఖీ కట్టి సోదరుడు సుడా చైర్మెన్ బచ్చు విజయ్ కుమార్ ఆశీర్వాదాలు పొందారు.

# చెన్నమనేని రాజేశ్వర్ రావు గొప్ప నాయకుడు..

## శత జయంతి వేడుకల్లో మంత్రి కొప్పుల



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 31:(నేటినిజం ప్రతినిధి): దివంగత చెన్నమనేని రాజేశ్వర్ రావు జీవితాంతం ప్రజల కోసం పోరాడారని, ఆయన గొప్ప నాయకుడని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, మేధావిగా జాతీయ స్థాయిలో ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. వేములవాడ పట్టణంలోని సంగీతా నిలయంలో దివంగత రాజేశ్వరరావు శతజయంతి వేడుకలకు హాజరై మంత్రి ఘన నివాళులర్పించారు. ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ.. రాజేశ్వర్‌రావు పోరాటాలు ప్రజల్లో ఎంతో చైతన్యాన్ని నింపాయని చెప్పారు.

వారి జ్ఞాపకాలు రాష్ట్ర చరిత్ర ఉన్నంత వరకు ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఉన్నత సామాజిక వర్గంలో జన్మించినా బడుగు బలహీన వర్గాల కోసం రాజేశ్వర్‌రావు పోరాడారని చెప్పారు. ప్రజల కోసం ఆయన జైలు జీవితం గడిపారని తెలిపారు. చెన్నమనేని కుటుంబం చాలా గొప్పదని, చెన్నమనేని రాజేశ్వరరావు, విద్యాసాగర్ రావు, హనుమంతరావు లాంటి నాయకులు గొప్ప సేవలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ రంగాల ప్రభుత్వ ప్రధాన సలహాదారు, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కాంపాక్ట్ ఎలక్ట్రిక్ ట్రాక్టర్- సిఎస్ఐఆర్ ప్రైమా ఈటీ11ని అభివృద్ధి చేసిన సిఎస్ఐఆర్ - సిఎం ఇఆర్ఐ

న్యూఢిల్లీ, ఆగష్టు 31:భారతదేశంలో, జనాభాలో దాదాపు 55% మందికి వ్యవసాయం ప్రాథమిక జీవనోపాధి వనరుగా ఉంది, 1.3 బిలియన్ ప్రజలకు ఆహారం అందిస్తోంది. దేశ జిడిపికి గణనీయంగా దోహదం చేస్తోంది. యాంత్రీకరణ ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో ట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయి. భారతీయ ట్రాక్టర్ పరిశ్రమ గత కొన్ని దశాబ్దాలలో ఉత్పత్తి సామర్థ్యం, సాంకేతికత పరంగా చాలా ముందుకు వచ్చింది.

సిఎస్ఐఆర్ సిఎంఇఆర్ఐ కి వివిధ స్థాయిలు, సామర్థ్యాలతో ట్రాక్టర్ల డిజైన్, అభివృద్ధిలో సిఎస్ఐఆర్ కి సుదీర్ఘ చరిత్ర ఉంది. 1965లో స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన స్వరాజ్ ట్రాక్టర్, 2000లో అభివృద్ధి చేసిన 35 హెచ్ పి సోనాలికా ట్రాక్టర్, 2009లో చిన్న, సన్నకారు రైతుల డిమాండ్ కోసం 12 హెచ్ పి చిన్న డీజిల్ కృషిశక్తి ట్రాక్టర్ తో ఈ ప్రయాణం ప్రారంభమైంది. వారసత్వాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి సిఎంఇఆర్ఐ ట్రాక్టర్ అభివృద్ధి పై అధునాతనసాంకేతిక పరిజ్ఞానంతో పనిచేయడం ప్రారంభించింది, ఫలితంగా ఈ ఇ-ట్రాక్టర్ ఆవిర్భవించింది.

సాంప్రదాయకంగా ట్రాక్టర్లు డీజిల్ ను ఉపయోగిస్తాయి, తద్వారా పర్యావరణ కాలుష్యానికి గణనీయంగా దోహదం చేస్తాయి. ఒక అంచనా ప్రకారం మన దేశ వార్షిక డీజిల్ వినియోగంలో ఇవి 7.4%, మొత్తం వ్యవసాయ ఇంధన వినియోగంలో 60% ఉన్నాయి. వచ్చే రెండు దశాబ్దాలలో వాటి పిఎం 2.5, ఎన్ ఒఎక్స్ ఉద్గారాలు ప్రస్తుత స్థాయి కంటే 4-5 రెట్లు పెరిగే అవకాశం ఉంది. ఈ రంగాన్ని విద్యుదీకరణ దిశగా వేగంగా మళ్లించేందుకు గ్లోబల్ కార్బన్ ఫుట్ ప్రింట్ తగ్గింపు వ్యూహం ఎంతో అవసరం . 2021 సంవత్సరంలో గ్లాస్గోలో జరిగిన సి ఒపి 26 శిఖరాగ్ర సమావేశంలో, 2030 నాటికి మొత్తం అంచనా వేయబడిన కార్బన్ ఉద్గారాలను ఒక బిలియన్ టన్నులు తగ్గించడానికి కృషి చేస్తామని భారతదేశం ప్రకటించింది. అలాగే 2070 నాటికి నికర జీరో కర్బన ఉద్గారాలను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందువల్ల, ట్రాక్టర్ల విద్యుదీకరణ ఈ లక్ష్యాలను సాధించడంలో మన దేశానికి సహాయపడే అవసరమైన దశ. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను మరింత తగ్గించాల్సిన అవసరాన్ని పరిగణనలోకి తీసుకొని, త్వరలో శిలాజ ఇంధనాల కొరతను పరిగణనలోకి తీసుకొని, మరింత స్థిరమైన వ్యవసాయం నేపథ్యంలో ఎలక్ట్రిక్ ట్రాక్టర్లను సాధ్యమైన పరిష్కారంగా గుర్తించారు. ఏదేమైనా, చాలా వాణిజ్య పరికరాలు అధిక-శక్తి యంత్రాలను కలిగి ఉంటాయి, ఇవి పెద్ద విస్తీర్ణ ప్రాంతానికి మాత్రమే సాధ్యమవుతాయి సుమారు 2 హెక్టార్లు లేదా అంతకంటే తక్కువ వ్యవసాయ భూమి ఉన్న భారతీయ సన్నకారు రైతులకు సవాలుగా ఉంటుంది. ఈ చిన్న ,సన్నకారు రైతులు 80% కంటే ఎక్కువ మంది రైతు సమాజాన్ని కలిగి ఉంటారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు సిఎస్ఐఆర్ సిఎంఇఆర్ఐ భారతదేశంలోని చిన్న, సన్నకారు రైతుల కోసం దేశీయంగా సిఎస్ఐఆర్ ప్రైమా ఈటీ11 పేరుతో కాంపాక్ట్ 100% ప్యూర్ ఎలక్ట్రిక్ ట్రాక్టర్ ను రూపొందించి అభివృద్ధి చేసింది. సిఎస్ఐఆర్ ప్రైమా ఇటి 11 ప్రత్యేకతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1) మొదటి అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మొత్తం ట్రాక్టర్ ను స్వదేశీ విడి భాగాలు, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో డిజైన్ చేసి తయారు చేశారు.

2) ట్రాక్టర్ వ్యవసాయ క్షేత్రానికి ఖచ్చితంగా సరిపోయేలా ఉండాలనే ప్రధాన అవసరానికి అనుగుణంగా దాని డైనమిక్స్, బరువు, , ట్రాన్స్ మిషన్ సర్దుబాట్లు, ఆ తరువాత లివర్ ,పెడల్ పొజిషన్ ఇలా ప్రతి దానిని పకడ్బందీగా పరిగణన లోకి తీసుకుని డిజైన్ చేశారు.

3) అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం లో మరో యు ఎస్ పి ఏమిటంటే ఇది మహిళా హితం (ఉమెన్ ఫ్రెండ్లీ) . దీనికోసం ఎర్గోనామిక్స్ లో ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఉదా: మహిళలు సులభంగా నడిపేలా లివర్లు, స్విచ్ లు మొదలైన అన్నింటినీ అనువుగా అమర్చారు. ఇంకా పెద్దగా శ్రమ పడకుండా అనేక యాంత్రిక వ్యవస్థలను సులభమైన నిర్వహణ కోసం ఎలక్ట్రానిక్ స్విచ్ లతో భర్తీ చేశారు.

4) రైతులు సాంప్రదాయ హోమ్ ఛార్జింగ్ సాకెట్ ఉపయోగించి ట్రాక్టర్ ను 7 నుండి 8 గంటల్లో ఛార్జ్ చేయవచ్చు. ఇంకా ట్రాక్టర్ ను పొలంలో 4 గంటలకు పైగా ఆపరేట్ చేయవచ్చు., సాధారణ హాలేజ్ ఆపరేషన్ విషయంలో అయితే ట్రాక్టర్ 6 గంటలకు పైగా నడవగలదు. భారతదేశంలో రైతులు తమ పనిని ఉదయం నుండి ప్రారంభించి మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకుంటారు . ఈ సమయంలో వారు తమ ట్రాక్టర్ ను ఛార్జ్ చేయవచ్చు, తద్వారా వారు తిరిగి మధ్యాహ్నం నుంచి వాటిని పనికి ఉపయోగించవచ్చు.

5) ట్రాన్స్మిషన్ విషయానికి వస్తే: సెమీ సింక్రనైజ్డ్ టైప్ గేరింగ్ సిస్టమ్ ను ఉపయోగించి బలమైన , సమర్థవంతమైన ట్రాన్స్మిషన్ సిస్టమ్ తో ట్రాక్టర్ ను డిజైన్ చేస్తున్నందున తక్కువ ఖర్చులో ఆశించిన సామర్థ్యాన్ని సాధించడానికి వీలవుతుంది.

6) ట్రాక్టర్ 500 కిలోలు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తే సామర్థ్యంతో అత్యుత్తమ హైడ్రాలిక్ కలిగి ఉంది. ట్రాక్టర్ ఫీల్డ్ ఆపరేషన్ కు మాత్రమే కాకుండా రవాణా ఆపరేషన్ కు అవసరమైన పనిముట్లను లిఫ్ట్ చేయగలదని ఇది సూచిస్తుంది. ఈ ట్రాక్టర్ గరిష్ఠంగా గంటకు 25 కిలోమీటర్ల వేగంతో 1.8 టన్నుల సామర్థ్యం గల ట్రాలీని నడపగలదు.

7) అవసరమైన కవర్లు, గార్డులతో పటిష్టంగా చేసిన డిజైన్ దానికి బురద, నీటి నుంచి రక్షణ కల్పిస్తుంది.

8) ఎలక్ట్రిక్ అంశాల విషయానికి వస్తే ప్రిస్మాటిక్ సెల్ కన్ఫర్మేషన్ తో అత్యాధునిక లిథియం అయాన్ బ్యాటరీ ని మనం ఎంచుకున్నాం. ఇది వ్యవసాయ అనువర్తనానికి లోతైన డిశ్చార్జ్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. 3000 చక్రాల (సైకిల్) కంటే ఎక్కువ జీవితకాలాన్ని కలిగి ఉంది.

9) కంట్రోలర్, ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ను వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా సవరించారు.

10) మరో ప్రత్యేక లక్షణం ఏమిటంటే, లోడ్ చేయడానికి ఎ2ఒ అనే పోర్ట్ అంటే వాహనం ఉంది, అంటే ట్రాక్టర్ పనిచేయనప్పుడు, దాని బ్యాటరీ శక్తిని పంప్,ఇరిగేషన్ వంటి ఇతర ద్వితీయ అనువర్తనాలకు ఉపయోగించవచ్చు. ఇంతకు ముందు ఎక్కడా లేని ఈ మొట్ట మొదటి ఎలక్ట్రిక్ ట్రాక్టర్ ను కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ న్యూఢిల్లీలో జరిగిన వన్ వీక్ వన్ ల్యాబ్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఆవిష్కరించారు.

డిఎస్ఐఆర్ కార్యదర్శి డాక్టర్ ఎన్ కలైసెల్వి , అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే ఈ ప్రభావవంతమైన సాంకేతిక పరిజ్ఞానం లైసెన్స్ ను హైదరాబాద్ కు చెందిన కెఎన్ బయోసైన్స్ కంపెనీ కి ఇచ్చారు. కుశాల్ ట్రాక్టర్ బ్రాండ్ కు, అనేక బయోసైన్స్ సంబంధిత అభివృద్ధి / ప్రోడక్టు లను క్షేత్ర స్థాయికి తీసుకు వెళ్ళడంలో ఈ కంపెనీ పేరు గాంచింది. ఈ ప్రాజెక్టు కూడా ఘన విజయం సాధించాలని ఆశిస్తున్నాం.

ఈ ట్రాక్టర్ సిఎస్ఐఆర్ ప్రైమా ఇటి 11 భారతదేశంలోని చిన్న , సన్నకారు రైతుల డిమాండ్లను తీర్చడం లో సుస్థిర వ్యవసాయంలో పురోగతిని సృష్టిస్తుందని భావిస్తున్నారు. తద్వారా ఈ పరిణామం ఉనబీనీబి;మేక్ ఫర్ ది వరల్డ్ఉనబీనీబి; అనే విప్లవాత్మక దార్శనికతతో ప్రపంచ ట్రాక్టర్ పరిశ్రమలో భారత దేశం నాయకత్వం వహించడానికి ప్రేరేపిస్తుంది.

# బిసి ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా దుబ్బాక వీర కుమార్

హైదరాబాద్ ఆగష్టు 31 ();నిజామాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా దుబ్బాక వీర కుమార్ నియమితులైనారు. ఈ మేరకు బిసి సంక్షేమ సంఘంజాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ల సహక్కుల సాదన కోసం జరిగే పోరాటం లో ఉద్యోగుల పాత్ర కీలక మన్నారు. పార్లమెంట్ లో బిసి బిల్లు పెట్టాలని, ఏణ్ణా లో బిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ను ఏర్పాటు చేయాలని, బిసి ఉద్యోగుల కు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసారు. అనంతరం దుబ్బాక వీర కుమార్ మాట్లాడుతూ బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. నిజామాబాద్ జిల్లా లో బిసి ఉద్యోగుల ను సంఘటితం చేసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవికి రావడానికి సహకరించిన బిసి సంక్షేమ సంఘం తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వేలో సత్తా చాటుతున్న రామన్ గౌడ్...

హైదరాబాద్ ఆగష్టు 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఖైరతాబాద్ నియోజకవర్గంలో బిజెపి అధిష్టానం అత్యంత రహస్యంగా చేపడుతున్న సర్వేల్లో బిజెపి సీనియర్ నాయకులు గడ్డం రామన్ గౌడ్ దూసుకుపోతున్నట్లు సమాచారం. నగరానికి నడిబొడ్డున ఉన్న ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఏ పార్టీకైనా ముఖ్యమే. పైగా ఈ స్థానం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ పరిధిలోదాయే. దీనితో కిషన్ రెడ్డి ,ఈ స్థానంపైప్రత్యేక దృష్టి పెట్టి, గెలిచే నాయకుడిని ఆచితూచి ఎన్నిక చేస్తున్నట్లు వినికిడి. ఈ నియోజకవర్గంలో మొత్తం 3 లక్షల పైగా ఉన్న ఓటర్లలో ,గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి పార్టీ అన్ని తానై వెనుక నిలిచినా సాధించింది కేవలం 34 వేల 666(24.7) ఓట్లు మాత్రమే.. ఈ ఓటర్లలో సగానికి పైగా బీసీలు ఉండడంతో , బిఆర్ఎస్ అభ్యర్థికి వరుసగా కలిసి వస్తుంది. ఈ నాయకునికి చెక్ పెట్టాలంటే బిజెపి కూడా బీసీ అభ్యర్థిని పెట్టాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ పరిణామాలతో అధిష్టానం వరుసగా సర్వేలు చేపడుతుంది .ఈ సర్వేల్లో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అనుకూలుడు ,చురుకైన, ఆర్ఎస్ఎస్ పునాదులు కలిగిన రామన్ గౌడ్ పేరుని మెజారిటీ బిజెపి నాయకులు ,కార్యకర్తలు, చూపిస్తున్నట్లు తెలియ వచ్చింది. అధిష్టానం కూడా భార్య కార్పొరేటర్ గా ,తను పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొనసాగుతుండడంతో ఇతని వైపే మొగ్గు చూపుతున్నట్లు పలువురు పార్టీ పెద్దలు తమ దగ్గరి నాయకులకు ఇండికేషన్ ఇస్తున్నారు . ఈ సంకేతాలతో ఇప్పటికె నియోజకవర్గంలోని చోటామోటా నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు ,రామన్ గౌడ్ ని కలిసి అభినందిస్తున్నట్లు నియోజకవర్గంలో వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

# శ్రీవారికి ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు.. ఈఓ ధర్మారెడ్డి



తిరుపతి, ఆగష్టు 31: శ్రీవారికి ఈ యేడాది రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి తెలిపారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 14 నుండి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. శాంతి భద్రతా చర్యలు నిర్వహణ పూర్తి భాద్యత తిరుపతి ఎస్పీ పరిధిలో ఉంటుందన్నారు. కమాండ్ కంట్రోల్ ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. భక్తులు వేచి ఉండేందుకు వివిధ ప్రాంతాల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

గరుడసేవ రోజు ఘాట్ రోడ్డులో ద్విచక్రవాహనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజులు అన్ని వెసులుబాటు దర్శనాలు, ఆర్జిత సేవలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. 9రోజులు 24 గంటల పాటు తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసులు ఉంటాయన్నారు. ఉదయం 8నుండి 10 గంటలకు, రాత్రి 7నుండి 9 గంటల మధ్య స్వామివారి వాహనసేవలు ఉంటాయన్నారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. తిరుపతిలోని పలు ప్రాంతాల్లో పోలీసు సెక్యూరిటీ చెక్ పోస్ట్‌లుంటాయన్నారు. సెప్టెంబర్ 18న సీఎం చేతుల మీదుగా తిరుపతిలో శ్రీనివాససేతు ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార ప్రాంత ప్రజలకు బ్రహ్మోత్సవాల సమయంలో రోజుకు వెయ్యిమందికి దర్శనం కల్పిస్తామన్నారు. క్రూరమృగాల సంచారం దృష్ట్యా నడకదారులు, ఘాట్ రోడ్లలో నిభందనలు కొనసాగుతాయన్నారు.

# మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించిన వట్టే జానయ్య బాధితులు

## –జానయ్య అక్రమాలపై సీరియస్ అయిన కమిషన్

హైదరాబాద్ ఆగష్టు 31(ఎక్స్ ప్రెస్ న్యూస్ );నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గా కొనసాగుతున్న వట్టే జానయ్య యాదవ్ బారీ నుండి రక్షించాలంటూ వట్టే జానయ్య బాధితులు బుధవారం మనవ హక్కుల కమిషన్ ను వేడుకున్నారు. సూర్యాపేటలో నయా నయీం..లా రాజ్యమేలుతున్నాడని,సారు కన్ను పడిందా కబ్జానే... పేదల కడుపు కొట్టి కోట్లకు పడగెత్తిన కబ్జాకోర్...అని బాదితులు పిరియాదు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గా కొనసాగుతున్నాడని,.హోదాకు చేసే పనులకు అస్సలు సంబంధం ఉండదు.ప్రస్తుతం సూర్యాపేట బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా పనిచేస్తున్న జానయ్య యాదవ్ ఇన్నాళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేయని దందా లేదు. పేదలకు భూములు ఆక్రమించడం,అడిగిన వారిని బెదిరించడం అతనికి వెన్నతో పెట్టిన విద్య అని పేర్కొన్నారు.

.కాగా ఇన్నాళ్లు ఆయన అధికార పార్టీలో ఉండడం తో...పోలీసులకు పిర్యాదు చేయడానికి భాదితులు వెనకడుగు వేశామన్నారు..ఇక రాను రాను జానయ్య అరాచకాలు మితి మీరడం తో పార్టీ పెద్దలు ఆయన్ని పక్కన పెట్టేశారన్నారు..

సుమారు 50 మంది బాధితులు జానయ్య ఆగడాలపై ఎస్పీకి పిర్యాదు చేశామన్నారు.కాని తమకు న్యాయం జరుగాలేదన్నారు. అంతేకాదు జానయ్య యాదవ్ వల్ల తమకు ప్రాణ హాని ఉందని,రక్షణ కల్పించాలని కూడా పిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు.

# తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించిన రాయల్ ఓక్ ఫర్నిచర్




హైదరాబాద్ ఆగష్టు 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ రాయల్ ఓక్ ఫర్నిచర్, తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరన లో బాగంగా హైదరాబాద్ లోని మలక్ పేట లో తమ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ స్టోర్‌ను అభిమానుల సమక్షంలో రాయల్ ఓక్ ఫర్నిచర్ ఛైర్మన్ విజయ్ సుబ్రమణియం, మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణియం, రిటైల్ హెడ్ హెచ్ ఎన్ సురేష్ , ఆంధ్ర ప్రదేశ్ఉతెలంగాణ స్టేట్ హెడ్ ప్రద్యుమ్న కరణం , సేల్స్ఉమర్చండైజింగ్ హెడ్ ప్రశాంత్ కోటియాన్ తో కలిసి ప్రారంభించారు. వినియోగదారులు సోఫాలు, రిక్లైనర్స్, డైనింగ్ టేబుల్స్ , మ్యాట్రెసస్, బెడ్స్, ఇంటీరియర్ డెకార్ మరియు సమగ్ర శ్రేణి ఆఫీస్, ఔట్ డోర్ ఫర్నిచర్ తో సహా అనేక రకాల స్టైలిష్ మరియు ఫంక్షనల్ వస్తువులను కస్టమర్‌లు కనుగొనవచ్చు. ఈ స్టోర్ హైదరాబాద్ లో రాయల్ ఓక్ యొక్క మొత్తం స్టోర్స్ సంఖ్యను 19 కు చేర్చుతుంది. ఈ స్టోర్ ప్రతి సంవత్సరం 2 లక్ష కంటే ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించనుంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ్ సుబ్రమణియం మాట్లాడుతూ, "మా తాజా స్టోర్‌ను ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా వున్నాము. ఈ స్టోర్, సరసమైన ధరలలో అత్యుత్తమ ఫర్నిచర్ అందించాలనే రాయల్‌ఓక్ నిబద్ధత కు ప్రాతినిధ్యం వహిస్తుంది.ఈ స్టోర్, మా వినియోగదారులకు అసాధారణమైన షాపింగ్ అనుభవాలను అందించగలదనే భరోసా కల్పించేందుకు మా బృందం తీవ్ర కృషి చేసింది. అత్యంత ఆకర్షణీయమైన మరియు పనితీరు కలిగిన ఫర్నిచర్ ను వినియోగదారులు ఇక్కడ ఎంచుకోవచ్చు. తమ ఇంటి కోసం ఖచ్చితమైన ఫర్నిచర్ ఎంచుకునేందుకు [illegible] వినియోగదారులను స్వాగతించేందుకు మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము" అని అన్నారు.

